జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | ఆదివారం 1 నవంబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com

11వ డివిజన్‌లో కబ్జాలే కబ్జాలు

- అటవీ భూములను వదలని కబ్జాదారులు
- ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు
- బై నంబర్లతో వర్డ్ బ్లాక్ రిజిస్ట్రేషన్లతో అమాయకులకు టోపి
- కబ్జాల వెనుక ఖద్దర్ లీడర్లు

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) : నిజామాబాద్ నగరంలోని 11వ డివిజన్ లో కబ్జాల పరంపర కొనసాగుతుంది. ఇటీవల అటవీ శాఖ 11వ డివిజన్ లో రెండు కాంపార్ట్ మెంట్ లలో 8 ఎకరాల రిజర్వు ఫారెస్టు భూమిలో వెలిసిన ఆక్రమణలు తొలగించాలని 152 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. అందులో 142 మంది వరకు తమకు పట్టాలు ఉన్నాయని అటవీ శాఖకు జాబితా అందజేశారు. అయితే సంబంధిత పట్టాలు రెవెన్యూ శాఖ జారీ చేసినవి ఉండగా అవన్నీ బోగస్ పట్టాలతో పాటు రెవెన్యూ శాఖ కేటాయించిన భూములకు సంబంధించినవని సంబంధిత పట్టాలకు, అటవీ భూమికి సంబంధం లేదని ఫారెస్టు అధికారులు తేల్చేశారు. కానీ 11వ డివిజన్ లో కేవలం అటవీ భూములే కాకుండా ప్రభుత్వం పేదలకు కేటాయించిన భూములను కూడా చెరబడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను చూపుతూ ఎడాపెడా కబ్జాలు చేస్తున్నారు. దొడ్డకొమురయ్య కాలనీ మొదలుకుని అసద్ బాబానగర్, బాబాన్ సాహెబ్ పహడ్, స్లాటర్ హౌజ్ వద్ద ఉన్న భూములకు రక్షణ లేకుండా పోయింది. యజమాని ఒకరు . . . కబ్జాదారులు మరొకరు అన్న చందంగా భూములను చెరబడుతున్నారు. అక్కడ ప్రభుత్వం కేటాయించిన పట్టాభూములను ఇతరులు కొనుగోలు చేయవద్దన్న నిబంధనలను తుంగలో తొక్కుతూ దానిపైనే వ్యాపారం చేస్తున్నారు. సర్కారు స్థలంలో రియల్ ఎస్టేట్ మాదిరిగా నిత్యం కబ్జాలు, అమ్మకాలు అనేవి రోజువారి తంతుగా మారాయి. కొందరు ఇళ్ళలోనే ప్రభుత్వం కేటాయించిన పట్టాల పేరిట నకిలీవి ముద్రించి పేదలకు అమ్మేస్తున్నారు. రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేస్తూ 2012లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో రద్దు చేసిన 1500 పట్టాల నంబర్లతోనే ప్లాట్లను విక్రయిస్తుండడం గమనార్హం. ఎవరైనా సంబంధిత పట్టాదారులు స్థానికంగా లేకపోతే తెల్లారేసరికే కబ్జా చేసేస్తున్నారు. రెవెన్యూ అధికారులు అటువైపు రారనే ధీమాతో బోగస్ పట్టాలతో భూములను కబ్జా చేసి అమాయకులకు అమ్మేస్తున్నారు. సాధారణంగా ఉన్న భూముల ధరలను మించి గజానికి 3 వేల నుంచి 5 వేల వరకు ధర నిర్ణయించి అమ్మేస్తున్నారు. బల్దియా అధికారులు ఇచ్చిన ఇంటి నంబర్లు, విద్యుత్ శాఖ ఇచ్చే మీటర్ నంబర్ల ఆధారంగా వర్డ్ బ్లాక్ రిజిస్ట్రేషన్ చేసి విక్రయిస్తున్నారు. చాలామట్టుకు స్టాంప్ పేపర్లపైనే లావాదేవీలు చేస్తూ అమాయకులపై కుచ్చుటోపి పెడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తరపున వకాల్త పుచ్చుకున్న లీడర్లు ప్లాట్ల దందా చేస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైం కేసుల కంటే కబ్జా కేసుల పంచాయితీలే ఎక్కువగా నమోదవుతున్నాయని రికార్డులు చెబుతున్నాయి. నిత్యం ఒక చోట భూముల కబ్జాలు, గొడవలు తాలుకు అనేవి రోజువారి తంతుగా మారింది. నగరంలోని పశువధ శాల వద్ద ఉన్న పట్టా భూమి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు బ్రహ్మణకుంట సమీపంలో ఉన్న పట్టాభూమి ఇప్పుడు వివాదాల కేంద్ర బిందువుగా మారింది.

విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమంపై అవగాహన

ఎల్లారెడ్డి , అక్టోబర్-31(ప్రజా జ్యోతి)పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డి విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీసు శాఖ పనితీరు, వైర్ లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 112 సేవలు, రిసెప్షన్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్

పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నేరాల దర్యాప్తు విధానాలపై విద్యార్థులకు అవగాహన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,పోలీస్ ఫ్లాగ్ డే--2026, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ విధులు, బాధ్యతలు, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీసు వ్యవస్థలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లను సందర్శించిన విద్యార్థులకు

మిర్చి, క్యాప్సికం సాగుతో అధిక లాభాలు

రైతుకు కలెక్టర్ ప్రశంసలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) కూరగాయల సాగుతో తక్కువ పెట్టుబడికి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపిన రైతు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, కోమిరెడ్డి అంజయ్య సాగు చేస్తున్న మిర్చి మరియు క్యాప్సికం తోటలను సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్, రైతుకు వస్తున్న ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కోమిరెడ్డి అంజయ్య మాట్లాడుతూ, తాను గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం పంటను సాగు చేస్తున్నానని

జిల్లాలో 30, 30(ఎ) పోలీస్ యాక్ట్ అమలు

జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) కామారెడ్డి జిల్లాలో శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు (నవంబర్ 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీస్ యాక్ట్--1861 అమలులో ఉంటుందని కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లా ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్‌లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజాధనానికి నష్టం కలిగించే చట్టవ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఈ విషయంలో పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఎల్లారెడ్డి మండల ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం కమిటీ ఎన్నిక

ఎల్లారెడ్డి, అక్టోబర్ -31(ప్రజా జ్యోతి) ఎల్లారెడ్డి మండల నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్ సమక్షంలో స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కనిరామ్ మెగావత్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. మండల అధ్యక్షులుగా భాస్కర్ రాథోడ్, ప్రధాన కార్యదర్శిగా దేవావత్ వినోద్, మహిళా ఉపాధ్యక్షురాలుగా అనిత దేవి, వసంత, కోశాధికారిగా శివ రాములు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా నౌసియా, ఉపాధ్యక్షులుగా సాయిలు, సవాయి సింగ్, కార్యదర్శిగా ఆనందరావు, కాశీనాథ్ లను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయులు అడక్వసి ద్వారా ప్రమోషన్ లో రిజర్వేషన్లు నష్టపోతున్నారని, నేటికి సమాజంలో అఫీషియల్ అంటరానితనాన్ని అనుభవిస్తున్నారని, ఇలాంటి దురాచారాలు పోయి సమాజంలో సమానత్వం రావాలని, ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, సంఘభలోపేతం కోసం కృషి చేయాలని, పేద ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి బాగా కష్టపడి పని చేయాలని, శాస్త్రీయ విద్య ద్వారా సమసమాజం ఏర్పడాలని, తద్వారా రాష్ట్రము దేశము అభివృద్ధి చెందాలని ఇలా అనేక అంశాలను విస్తృతంగా చర్చించారు. స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ సమాజంలో గ్రామీణ ప్రాంతంలో ప్రజల పరంగా, పట్టణ స్థాయిలో ఉద్యోగ పరంగా, రాజకీయపరంగా, అత్యున్నత స్థాయిలో ఉన్న వ్యక్తులకు కూడా ఈ అంటరానితనము, అవమానాలు ఎదురవుతున్నాయని ఇది యావత్ మానవాళికి సిగ్గుచేటని, ఇది మానవత్వాన్ని మంటగలిపే మూఢత్వము, మూర్ఖత్వమని, భారత రాజ్యాంగపరంగా అందరూ సమానమేనని, సమసమాజ ఏర్పాటు కోసం రాజ్యాంగబద్ధంగా అందరూ కృషి చేయాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు కలలు కన్న నవభారత నిర్మాణానికి కృషి చేయాలని, అది కేవలం విద్య వల్లనే సాధ్యమని, ఎన్నెన్నో సామాజిక, విద్య పరమైన అంశాలను కూలంకషంగా చర్చించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొంగల వెంకట్, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ కనిరామ్ మెగావత్ జిల్లా ఉపాధ్యక్షులు జ్ఞానేశ్వర్, మాజీ మండల అధ్యక్షులు మంత్రి వెంకటయ్య, సంఘ బాధ్యులు రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి.. బాన్సువాడలో కొవ్వొత్తుల ర్యాలీ

బాన్సువాడ, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి): పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బాన్సువాడలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడి అమరులైన పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ శనివారం సాయంత్రం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.బాన్సువాడ డీఎస్పీ విట్టల్ రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి కొవ్వొత్తుల ర్యాలీ ప్రారంభమైంది. పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను గుర్తు చేసుకుంటూ పోలీసు అధికారులు, సిబ్బంది కొవ్వొత్తులు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు. అమరులైన పోలీసులకు ఘనంగా నివాళులర్పించారు.దేశంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని, ఈ క్రమంలో కొందరు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బందితోపాటు యువత పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

గూడెంలో మహిళా సంఘ భవనానికి భూమిపూజ

కామారెడ్డి రూరల్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో వీబీజీ రామ్ జి నిధుల ద్వారా రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న మహిళా సంఘ భవనానికి శనివారం భూమిపూజ, ముగ్గు వేసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి గౌడ్, ఉపసర్పంచ్ కొండి అశోక్, మహిళా సంఘం అధ్యక్షురాలు గుడుగుల మమత, గుడుగుల ఈశ్వరి, సీఏలు సుంకరి లక్ష్మి, కవిత, గ్రామ పెద్దలు భూపతి రెడ్డి, ఉమాపతి రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి రానుండటంతో మహిళలు హర్షం వ్యక్తం చేశారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి)జన్మభూమి రోడ్డులో గల ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారత ఉక్కు మనిషి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాలను ఏకం చేసి, ఐక్య భారత నిర్మాణానికి పునాది వేసిన ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం అని, దేశ ఐక్యతే మన బలం జాతీయ సమగ్రతే మన లక్ష్యం అని నినదించిన ఆ మహనీయుడు సైనిక చర్య ద్వారా నియంత నిజాం తల వంచి తెలంగాణ ప్రాంతానికి విమోచనం కల్పించి భారతందేశంలో కలిపారని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ మహనీయుని జయంతి నీ జాతీయ సమైక్యత దినోత్సవం గా జరుపుకోవాలని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని అన్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) దేశ సమైక్యత, సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశాన్ని ఐకమత్యంగా ఉంచడంలో కృషిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని , దేశానికి దిశ,నిర్దేశం చేసిన ఆయన చిరస్మరణీయూడని అన్నారు. అనంతరం దేశ ఐకమత్యం, సమగ్రత,భద్రతను కాపాడటానికి స్వయంగా అంకిత మవుతానని,దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని జిల్లా కలెక్టర్ అధికారులు,ఉద్యోగుల చే రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు .రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డి ఆర్ ఓ పాండు, జిల్లాఅధికారులు,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి

జిల్లా పోలీస్ కార్యాలయంలో

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలు దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రత పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత-జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని శనివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభభాయ్ పటేల్ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను ఏకం చేసి సమైక్య, బలమైన భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు, దేశం పట్ల అచంచలమైన నిబద్ధత నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ జాతీయ సమైక్యతను బలోపేతం చేయడంలో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వం, అంతర్గత భద్రతను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలుగుతూ దేశ అభివృద్ధి, శాంతిభద్రతలు, సామాజిక సామరస్యానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ ప్రజల భద్రతతో పాటు దేశ అంతర్గత భద్రత పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, విధి నిర్వహణలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని జాతీయ సమైక్యతను మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కే. నరసింహారెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, డీపీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గంగాధర్‌కు ఘనంగా వీడ్కోలు

ఉద్యోగ విరమణ సందర్భంగా ఘన సన్మానం.. సేవలను కొనియాడిన ప్రముఖులు

బీర్కూర్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):బీర్కూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాటర్‌మెన్‌గా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన దువ్వల గంగాధర్‌కు శనివారం ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మామిళ్ల మోహన్ రెడ్డి మాట్లాడుతూ, గంగాధర్ తన విధులను బాధ్యతాయుతంగా నిర్వహిస్తూ కళాశాల అభివృద్ధిలో కీలక భాగస్వామిగా నిలిచారని కొనియాడారు. ఆయన క్రమశిక్షణ, అంకితభావం, సేవా దృక్పథం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కామారెడ్డి జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం మాట్లాడుతూ, గంగాధర్ కళాశాలకు అందించిన సేవలను ప్రశంసించారు. ఉద్యోగ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం గంగాధర్‌ను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధర్మ తేజ, నాయకులు రఘు, విట్టల్, ఏపీపీ చైర్‌పర్సన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొని గంగాధర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

అంటరానితనం నేరం.. వివక్ష చూపితే చర్యలు తప్పవు: తహసీల్దార్ సవాయిసింగ్

బీర్కూర్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి):కులమతాలకు అతీతంగా సమానత్వం, సోదరభావంతో జీవిస్తూ కుల వివక్షకు తావులేని సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహసీల్దార్ సవాయిసింగ్ పిలుపునిచ్చారు. అంటరానితనం చట్టరీత్యా నేరమని, ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్ష చూపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.బీర్కూర్ మండలం దామరంచ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహసీల్దార్ సవాయిసింగ్, ఏఎస్ఐ ఉమ్రూ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలు, దేవాలయాల్లో కుల వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు కల్పించాలని సూచించారు. అన్ని కులాల వారు దేవాలయాల్లోకి వెళ్లి పూజలు చేసుకునే హక్కు కలిగి ఉన్నారని స్పష్టం చేశారు. గతంలో టీ దుకాణాల్లో దళితుల కోసం ప్రత్యేక గ్లాసులు ఏర్పాటు చేసే వివక్షాపూరిత ఆచారాలు ఉండేవని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు తగ్గుముఖం పట్టి ప్రజలు కలిసిమెలిసి జీవించడం సంతోషకరమన్నారు. పాతకాలపు వివక్షాపూరిత ఆచారాలను విడనాడి, విద్య, సామాజిక చైతన్యంతో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. గ్రామాల్లో కులమత భేదాలు లేకుండా ఐకమత్యంతో జీవిస్తూ ప్రశాంతమైన వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన పీఎం శ్రీ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలల నుంచి సుమారు 120 మంది విద్యార్థుల ఉత్సాహభరిత పాల్గొనడం

క్రీడా స్ఫూర్తిని చాటిన విద్యార్థులు.. ప్రతిభను ప్రదర్శించిన క్రీడాకారులు



కామారెడ్డి రూరల్, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి)జిల్లా స్థాయిలో నిర్వహించిన పీఎం శ్రీ (పి ఎమ్ శ్రీ) అథ్లెటిక్స్ క్రీడా పోటీలు విజయవంతంగా ముగిశాయి. కామారెడ్డిలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లాలోని 28 పీఎం శ్రీ పాఠశాలలకు చెందిన సుమారు 120 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ అథ్లెటిక్స్ విభాగాల్లో విద్యార్థులు తమ క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తూ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీపడి తమ ప్రతిభను చాటుకున్నారు. ఇందిరాగాంధీ స్టేడియం వేదికగా జరిగిన ఈ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు విజయవంతంగా పూర్తికావడంతో విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో హర్షం వ్యక్తమైంది. పాఠశాల స్థాయి నుంచే క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులుగా ఎదిగేందుకు మంచి అవకాశాలు లభిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

మిర్చి, క్యాప్సికం సాగుతో అధిక లాభాలు

రైతుకు కలెక్టర్ ప్రశంసలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) కూరగాయల సాగుతో తక్కువ పెట్టుబడికి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపిన రైతు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, కోమిరెడ్డి అంజయ్య సాగు చేస్తున్న మిర్చి మరియు క్యాప్సికం తోటలను సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్, రైతుకు వస్తున్న ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కోమిరెడ్డి అంజయ్య మాట్లాడుతూ, తాను గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం పంటను సాగు చేస్తున్నానని తెలిపారు. ఒక ఎకరా విస్తీర్ణంలో క్యాప్సికం సాగు చేసి సుమారు 30 టన్నుల దిగుబడిని సాధించినట్లు వెల్లడించారు. పండించిన పంటను టన్నుకు రూ.40,000 చొప్పున విక్రయించగా, మొత్తం రూ.12 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సాగు ఖర్చులు, ఇతర వ్యయాలు పోను సుమారు రూ.10 లక్షల వరకు నికర ఆదాయం పొందినట్లు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని, ముఖ్యంగా క్యాప్సికం వంటి ఉద్యాన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల మంచి దిగుబడితో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చని రైతు తన అనుభవాన్ని వివరించారు. గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం సాగు ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నానని, ఇతర రైతులు కూడా పంటల మార్పిడి విధానాన్ని అనుసరిస్తూ కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ రైతుతో మాట్లాడి, ఉద్యాన పంటల సాగులో అనుసరిస్తున్న పద్ధతులు, పంటల యాజమాన్యం, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని, ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని రైతులకు సూచించారు. రైతులు తమకున్న భూమి, నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించుకోవాలని, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖల అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి జ్యోతి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి, ఉద్యాన శాఖ అధికారి సుమన్, ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడి, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్లలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాలు

పోలీస్ ఫ్లాగ్ డే--2026

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) పోలీసుల విధులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నేరాల దర్యాప్తు విధానాలపై విద్యార్థులకు అవగాహన పోలీసు అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి -- జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,పోలీస్ ఫ్లాగ్ డే--2026, పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో విద్యార్థుల కోసం ఓపెన్ హౌస్ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల ద్వారా పోలీస్ శాఖ విధులు, బాధ్యతలు, నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, ప్రజలకు అందిస్తున్న సేవలు, పోలీసు వ్యవస్థలో వినియోగిస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లను సందర్శించిన విద్యార్థులకు పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, వాటి విధులు, ఫిర్యాదుల స్వీకరణ, కేసుల నమోదు, దర్యాప్తు ప్రక్రియ, నేరస్థులను గుర్తించే విధానాలను అధికారులు వివరించారు. నేరాలు జరిగినప్పుడు సంఘటనా స్థలంలో ఆధారాల సేకరణ, క్లూస్ టీమ్ పనితీరు, వేలిముద్రల సేకరణ, ఫింగర్ ప్రింట్ పరికరాల వినియోగం, సాంకేతిక ఆధారాలతో నేరాలను ఛేదించే విధానాలను ప్రత్యక్షంగా వివరించారు. పోలీస్ శాఖలో వినియోగించే ఆయుధాలు, భద్రతా పరికరాలు, ఇతర సామగ్రిని విద్యార్థులకు చూపిస్తూ వాటి పనితీరు, వినియోగంపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రత కోసం పనిచేస్తున్న షీ టీమ్స్, భరోసా కేంద్రాల సేవలు, డయల్ 112 అత్యవసర సేవల గురించి వివరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఓటీపీ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత, పెట్రోలింగ్ విధానాలు, అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రక్రియపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ...!

ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని తెలిపారు. పగలు, రాత్రి తేడా లేకుండా పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. సమాజ రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. అమరవీరుల త్యాగాలను ప్రతి విద్యార్థి, ప్రతి పౌరుడు గుర్తుంచుకోవాలని కోరారు.విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, బాధ్యతలు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఓపెన్ హౌస్ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, క్రమశిక్షణతో మెలగాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చట్టాన్ని గౌరవించే ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, నేరాల నియంత్రణ, ప్రజా భద్రతలో ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పోలీస్ శాఖ పట్ల అవగాహన, చట్టాల పట్ల గౌరవం, సామాజిక బాధ్యత పెంపొందుతాయని తెలిపారు. పోలీసులకు, ప్రజలకు మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు, సిబ్బంది, వివిధ పోలీస్ విభాగాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోయాబీన్ దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

నిందితుడి అరెస్ట్, రిమాండ్ కు తరలింపు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) 93 కిలోల సోయాబీన్‌తో పాటు జుక్కల్‌లో దొంగిలించిన హోండా షైన్ మోటార్ సైకిల్ స్వాధీనం తేది. 29.10.2026న కాస్లాబాద్ గ్రామానికి చెందిన రైతు చౌదరి అనంతరావు తన ఇంటి ఆవరణలో నిల్వ ఉంచిన రెండు సంచుల సోయాబీన్ (సుమారు రూ.6,000 విలువ) గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించినట్లు పెద్దకొడపగల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పెద్దకొడపగల్ పోలీసులు స్థానికంగా సమాచారం సేకరించడంతో పాటు అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తూ దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో లభించిన ఆధారాలు, విశ్వసనీయ సమాచారం మేరకు 31.10.2026న బేగంపూర్ గేట్ సమీపంలోని ఎన్హెచ్-161 వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వెళ్తున్న వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో కాస్లాబాద్ గ్రామంలో సోయాబీన్ దొంగతనానికి పాల్పడినట్లు, అదేవిధంగా గతంలో జుక్కల్ మండలం ఖండేబల్లూర్ గ్రామంలో మోటార్ సైకిల్ దొంగిలించినట్లు వెల్లడైంది.

కేసు వివరాల్లోకి వెళ్తే...!

నిందితుడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నప్పటికీ, మద్యపానం మరియు విలాసవంతమైన జీవనశైలికి అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలకు పాల్పడుతున్నట్లు విచారణలో వెల్లడైంది. సుమారు ఏడు నెలల క్రితం జుక్కల్ మండలం ఖండేబల్లూర్ గ్రామంలోని మెకానిక్ షాపు ముందు పార్క్ చేసిన హోండా షైన్ మోటార్ సైకిల్‌ను దొంగిలించి, రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు తొలగించి ఉపయోగిస్తున్నాడు.

ఈ క్రమంలో కాస్లాబాద్ గ్రామానికి చెందిన రైతు అనంతరావు ఇంటి ఆవరణలో నిల్వ ఉంచిన రెండు సంచుల సోయాబీన్‌ను దొంగిలించి తన ఇంట్లో దాచిపెట్టాడు. వాటిని మోటార్ సైకిల్‌పై పిట్లం ప్రాంతంలో విక్రయించడానికి తీసుకెళ్తుండగా బేగంపూర్ గేట్ వద్ద పోలీసుల వాహన తనిఖీల సమయంలో పట్టుబడ్డాడు.

నిందితుడి వివరాలు..!

సొంటికె నారాయణ తండ్రి భాగయ్య,(43) గ్రామం కాస్లాబాద్, మండలశీ పెద్ద కొడపగల్ స్వాధీనం చేసుకున్న వస్తువులు కాస్లాబాద్ గ్రామంలో దొంగిలించిన 93 కిలోల సోయాబీన్ (రెండు సంచులు)జుక్కల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగిలించబడిన నల్లరంగు హోండా షైన్ మోటార్ సైకిల్. ఈ కేసును సమర్థవంతంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి, దొంగిలించబడిన సోయాబీన్‌తో పాటు మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్న పెద్దకొడపగల్ ఎస్ఐ జి. అరుణ్ కుమార్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, అభినందించారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యం

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) కామారెడ్డి ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంపొందించి, వారిని పరిశోధన రంగం వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఇస్రో సందర్శించే అవకాశాన్ని కల్పించేందుకు ప్రత్యేక పోటీ పరీక్ష నిర్వహించారు.గత సంవత్సరం నిర్వహించిన ఇస్రో క్విజ్ పోటీల్లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా ఎంపికైన 50 మంది విద్యార్థులతో పాటు 30 మంది ఉపాధ్యాయులకు ఇస్రో సందర్శించే అవకాశం కల్పించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధించిన విజయాలు, అంతరిక్ష విజ్ఞానం, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు.గత సంవత్సరం వచ్చిన మంచి స్పందనను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మరింత ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఇస్రో క్విజ్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 772 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో కామారెడ్డి డివిజన్ నుంచి 552 మంది, బాన్సువాడ డివిజన్ నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పరీక్ష ద్వారా ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులను, 30 మంది ఉపాధ్యాయులను ఇస్రో విద్యా సందర్శనకు ఎంపిక చేయనున్నారు. ఇకపై ప్రతి సంవత్సరం రెండుసార్లు ఇలాంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, మరింత ఎక్కువ మంది విద్యార్థులకు ఇస్రో వంటి ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థలను సందర్శించే అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, నూతన ఆవిష్కరణలు మరియు పరిశోధనల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరగడంతో పాటు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదిగేందుకు ప్రేరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, వారికి ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడం, అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ గిరి, జిల్లా విద్యాశాఖ అధికారి సి. మల్లికార్జున్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, వివిధ పాఠశాలల భౌతిక, రసాయన, జీవశాస్త్ర ఉపాధ్యాయులు, వివిధ మండలాల నుంచి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.గ్రామీణ విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగి, వారిని అంతరిక్ష పరిశోధనల వైపు నడిపించే దిశగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం విద్యారంగంలో అభినందనీయమైన ముందడుగుగా నిలుస్తోంది.

ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాలకు గోదాములు మరియు రైస్ మిల్లుల ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించే పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఖేతి బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహణ

సదాశివనగర్, అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి)సదాశివనగర్ మండలం తిమ్మాజీవాడి గ్రామంలో శనివారం ఖథ్ బచావ్ (సాగు భూమి సంరక్షణ) కార్యక్రమం పై మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి. అవగాహన సదస్సు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రజాపతి మాట్లాడుతూ రైతులు మట్టి పరీక్షలు చేయించుకుని సమతుల్య ఎరువులు వాడాలని అడిగి తెలుసుకోవాలన్నారు, ఎరువుల వాడకం పంట మార్పిడి ప్రకృతి వ్యవసాయం నీటి సంరక్షణ నిర్వహణ పంట అవశేషాల నిర్వహణ అంశాల పైన రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఎల్ నినొ ప్రభావంతో నీటి పొదుపు చర్యలను పాటించి పంటల వైవిధ్యం చేపట్టాలని పిలుపునిచ్చారు, యాసంగిలో వరి విస్తీర్ణం పూర్తిగా తగ్గించి మొక్కజొన్న,శనగలు,సజ్జలు,మినుములు,పెసలు పంటలు సాగు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందిపేట్ భవాని-సాయిలు. ఉప సర్పంచ్ రవీందర్ రావు. పాలకవర్గ సభ్యులు ఏఈఓ సురేందర్. గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఓపెన్ హౌస్ కార్యక్రమంపై అవగాహన

ఎల్లారెడ్డి , అక్టోబర్-31(ప్రజా జ్యోతి)పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్లలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డి విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీసు శాఖ పనితీరు, వైర్ లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, ఎఫ్ఐఆర్ రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 112 సేవలు, రిసెప్షన్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్ మెంట్ పోలీసు డిపార్ట్ మెంట్ అని సూచించారు. పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై, పోలీసు ఆయుధాల పనితీరు, షీ టీమ్, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో

సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీసు స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని

విధానం ఏ విధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పోలీసు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు , పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అమరవీరుల త్యాగాలకు ఘన నివాళి

జిల్లావ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి) పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఆదేశాల మేరకు కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లా వ్యాప్తంగా క్యాండిల్ ర్యాలీలు ఘనంగా నిర్వహించారు. కామారెడ్డి పట్టణంలో అశోక్ నగర్ చౌరస్తా నుంచి కొత్త బస్టాండ్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి పాల్గొని పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్, పట్టణ ఎస్హెచ్ఓ బి. నరహరి, పోలీస్ అధికారులు, సిబ్బంది, యువత, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా బాన్సువాడ పట్టణంలో డీఎస్పీ పి. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ నిర్వహించగా, పట్టణ ఎస్హెచ్ఓ టి. శ్రీధర్, పోలీస్ అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోనూ సంబంధిత పోలీస్ అధికారులు, ఎస్ఐలు, సిబ్బంది ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీలు నిర్వహించి పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణ కోసం విధి నిర్వహణలో తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన పోలీస్ అమరవీరుల సేవలు చిరస్మరణీయమని తెలిపారు. వారి ధైర్యసాహసాలు, నిస్వార్థ సేవలు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

మాల పోచమ్మ చిలకలమ్మ గుడి అడ్డుకుంటున్నారు

గ్రామ విడిసి కమిటీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) ఉప్పల్ వాయి గ్రామంలో మాల పోచమ్మ, మాదిగ చిలకలమ్మ గుడి నిర్మాణాన్ని గ్రామ విడిసి కమిటీ సభ్యులు అడ్డుకుంటున్నారని, వారి పైన చర్యలు తీసుకొని వెంటనే వారినీ అరెస్ట్ చేయాలని అంబేద్కర్ యువజన సంఘం, ఎమ్మార్పీఎస్ సంఘం,మాల మహానాడు సంఘం డిమాండు చేశారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్. అండ్. బి గెస్ట్ హౌస్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కోత్తోల్ల గంగారం, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట రాములు, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ సుధాకర్, ప్రసన్న మాట్లాడుతూ ఉప్పల్ వాయి గ్రామంలోని గత విడిసి ఆధ్వర్యంలో గ్రామంలో ఒకే వద్ద 8 గుళ్లను కట్టుకోవాలని తీర్మానం చేయడం జరిగిందని, కొత్తగా వచ్చిన విడిసి కమిటీ సభ్యులు కుల వివక్షత చూపిస్తూ ఇక్కడ మాల పోచమ్మ, మాదిగ చిలుకలమ్మ గుడి కట్టొద్దని అంటున్నారని, దీనిపైన జిల్లా ఎస్పీ కి ఫిర్యాదు చేయడం జరిగిందని, వెంటనే వీడీసీ కమిటీ పైన కేసు నమోదు చేయడం జరిగింది తెలిపారు. అన్ని గుళ్ళతో పాటు మాల పోచమ్మ గుడి, మాదిగ చిలుకలమ్మ గుడి అన్ని గుడి నిర్మానులతో పాటు మా గుళ్లను కూడా నిర్మించాలని డిమాండ్ చేశారు. విడీసీ కమిటీ సభ్యులు రోజురోజుకు మితిమీరుతున్నాయని వీడిసి సభ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు అధ్యక్షుడు కంకణాల రమేష్, అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు ధ్యామణి భూపతి, ఆర్టిఐ లేగ్గేలా రాజు, ఎమ్మార్పీఎస్ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తిగారి లక్ష్మి, ఉప్పల్ వాయి మాల కులగ్రామస్తులు పాల్గొన్నారు.

కాలభైరవ స్వామి దుకాణాల సముదాయము టెండర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) దేవాదాయ ధర్మాదాయశాఖ కామారెడ్డి జిల్లా, రామారెడ్డి మండలం, ఇసన్నపల్లి (రామారెడ్డి) గ్రామము శ్రీ కాలభైరవస్వామి దేవస్థానము. నందు సదరు దేవస్థానములో 1) కిరాణం, టెంకాయ, గుమ్మడికాయ, పూజా సామాగ్రి, బుక్ స్టాల్ఇందు మూలంగా సమస్త గ్రామ ప్రజలకు భక్తులకు వ్యాపార -- సామాగ్రి, పూసవేర్లు దుకాణము సంబందించి తేది: 02-11-2026 సోమవారం రోజున మధ్యాహ్నం 2-00 గం, లకు దేవస్థానము యందు బహిరంగ వేలము నిర్వహించ బడును కావున ఆసక్తి గలవారు రూ. 50.000/- డిపాజిట్ చెల్లించి వేలము యందు పాల్గొన గలరు. వేలములో పాల్గొను వారు "కుల ధృవీకరణ పత్రం" తప్పని సరిగా తీసుకరాగలరు. వేలము షరతులు వేలము సమయం నందు తేటపబడును.

నోట్.....!

ఈ యొక్క వేలం పాట తుది నిర్ణయం దేవాదాయ శాఖ వారికి షరతులు వర్తిస్తాయి

ఇట్లు

కార్యనిర్వాహణాధికారి కాలభైరవస్వామి దేవస్థానం గ్రా॥ ఇన్నపల్లి (రామారెడ్డి) రామారెడ్డి, జిల్లా కామారెడ్డి

ప్రభుత్వ ఆసుపత్రి లో ఏఐటీయూసీ 107వ. ఆవిర్భావ దినోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జెండాను పూర్వ జిల్లా కార్యదర్శి పి బాలరాజ్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఈ సభకు ముఖ్య అతిథిగా బాలరాజ్ మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ దశరథ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రంలో ఉద్యమాల్లో కార్మికుల హక్కుల కోసం సాధన లక్ష్యంగా 1920 అక్టోబర్ 31న ఏర్పడిన భారతదేశంలో మొదటి సంఘం ఏఐటీయూసీ అని వారన్నారు ఈ సందర్భంగా 107 వ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఘనంగా ఏఐటీయూసీ పుట్టినరోజు జరుపుకోవడం గర్వకారణం అని వారన్నారు అదేవిధంగా మొట్టమొదటి జాతీయ కార్మిక సంఘం వర్కర్స్ కోసం అనేక ఉద్యమాలు కార్మికుల హక్కుల కోసం పని భద్రత కోసం పిఎఫ్ పిఎస్ఐ కోసం సమాన పనికి సమాన వేతనం కోసం కార్మికులు పెంచిన పనిగంటలు తగ్గించాలని అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్న భారతదేశంలో ఏకైక సంఘం అని అది ఏఐటీయూసీ వారన్నారు ఇప్పటికైనా కార్మికులకు సుప్రీంకోర్టు జీవ ప్రకారం కనీస వేతనాలు ఇవ్వాలని అదేవిధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని పనిగంటలను ఎనిమిది గంటలకు కొనసాగించాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఏఐటీయూసీ మాజీ జిల్లా కార్యదర్శి పి బాలరాజు మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్ దశరథ్ కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీనివాస్ కోశాధికారి ఎండి రఫీక్. ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం ప్రవీణ్ ఆస్పత్రి కార్మికులు సత్యం సునీత దశరథ్ ఫాతిమా నర్సింలు ఎం లక్ష్మి యాదగిరి విజయలక్ష్మి పద్మ నరేష్ మమత నాగమణి గంగాధర్ స్వప్న లజ్జీరావ్ సందీప్ రాజేశ్వర్ దయాకర్ గంగాధర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల వీక్షన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (ప్రజా జ్యోతి)గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించిన రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యత దినోత్సవం) వేడుకల ప్రత్యక్ష ప్రసారాన్ని కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రొజెక్టర్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి తో పాటు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది, సాయుధ రిజర్వ్ పోలీస్ సిబ్బంది పాల్గొని గుజరాత్లో జరిగిన జాతీయ ఐక్యత దినోత్సవ వేడుకలను ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు (ఆర్ఐలు) పాల్గొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, ఐక్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలనే స్ఫూర్తిని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

అటవీ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన వారిపై కేసు నమోదు

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 31 లింగంపేట మండలంలోని పర్మల్లా గ్రామానికి చెందిన కోడబోయిన సాయిలు అటవీ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆటంకం కలిగించి వారితో దురుసుగా ప్రవర్తించినట్లు ఎస్సై దీపక్ కుమార్ తెలిపారు, శెట్పల్లి అటవీ ప్రాంతంలో అక్రమంగా మొరం తవ్వకాలు చేపడుతున్న జెసిబిని సీజ్ చేశామన్నారు, అటవీ అధికారుల విధులకు ఆటంకం కలిగించి దుర్భాషలాడటంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దీపక్ కుమార్ పేర్కొన్నారు

ప్రధాన రహదారుల్లో ధాన్యం ప్రయాణికులకు ఇక్కట్లు

ప్రజా జ్యోతి,లింగంపేట్ డబర్ 31 లింగంపేట మండలంలో పలు గ్రామాల్లో రోడ్లపై రైతులు వడ్లు ఆరబోస్తుండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, రహదారిపైనే వడ్లు ఆరబోస్తుండడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతుందని ప్రయాణికులు వాపోతున్నారు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు రహదారిపై వడ్లు అరబోయకుండా సంబంధిత అధికారుల సూచనలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 31 లింగంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో శనివారం ఎస్సై దీపక్ కుమార్ ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు, పోలీస్ స్టేషన్ లో రిసెప్షన్ వ్యవస్థ, కేసుల డైరీలు, ఆయుధాలు, విధులు, షీ టీమ్స్ నిర్వహణ, సైబర్ మోసాలపట్ల జాగ్రత్తలను లింగంపేట్ గర్ల్స్ హైస్కూల్ నుండి హాజరైన విద్యార్థినులకు ఎస్ఐ దీపక్ కుమార్ వివరించారు.

వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 31 లింగంపేట మండలంలోని ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర ఆర్ఎంపి ఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి రాజేశ్వర్ తెలిపారు, ఆయన మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం జరిగేలా కృషి చేస్తానని అన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ అజీజ్ పాల్గొన్నారు.

జలసిరి పనులపై అవగాహన సదస్సు

ప్రజా జ్యోతి,లింగంపేట్ అక్టోబర్ 31 లింగంపేట మండలంలోని ఒంటరిపల్లి గ్రామంలో నిర్వహించిన జలసిరి కార్యక్రమం లో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా తవ్వించుకోవాలని నీటి తొట్లను ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రం చేయాలని ఆయన సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, కార్యదర్శులు, మరియు ఎంపీవో మళహరి, అధికారులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు

ఆర్మూర్,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 31: జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జి జి ఫౌండేషన్ చైర్మన్ లయన్ నివేదన్ గుజరాతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్తు భారతదేశ వ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటారనీ

దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేవని

మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అదేవిధంగా 1918 లో ఖేడా సత్యాగ్రహంలో మరియు 1928 లో బార్డోలి సత్యాగ్రహం లో రైతుల పక్షాన ఆంగ్లేయులతో పోరాటం చేయడం జరిగింది.అదే తరుణంలో ఆయనకు 'సర్దార్' అనే బిరుదు కూడా వచ్చింది.1950 ఆగస్టు15 వ తేదీన మరణించడం జరిగింది.ఆయన జ్ఞాపకార్థం గుజరాత్ రాష్ట్రంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం స్టాట్యూ ఆఫ్ యూనిటీ ని నిర్మించడం జరిగిందని తెలిపినారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ దేశ ఐక్యతను కాపాడుతూ మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా సోదర భావంతో జీవిస్తూ దేశ అభివృద్ధికి తన వంతు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యావత్తు భారతదేశ ప్రజలందరూ ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉందని తెలుపుతూ అదేవిధంగా సర్దార్ కు భారత దేశ ఉక్కు మనిషి గా కూడా గౌరవంగా పిలుస్తారని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ వెండి బంగారు వర్తక సంఘ అధ్యక్షులు మంచిర్యాల కిషన్,జి జి ఫౌండేషన్ సభ్యులు సంతాని విజయ్, దోండి నారాయణ్ వర్మ, అల్జాపూర్ మహేష్,విజయ్ బొచ్కర్,బేల్దారి శ్రీనివాస్, కోలు శేఖర్,డీజే విశాల్, కర్తన్ నవీన్,పాల శేఖర్, నవీన్,దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలోని బోదాస్ రాజయ్య తండ్రి బుచ్చయ్య ఇంటి నంబరు 3-30/బి గలదు ఈ యొక్క ఇల్లు షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు అంటుకున్నవి ఇందులో స్మార్ట్ టీవీ 42 ఇంచెస్, రెండు తులాల గోల్డ్ చైన్, బుట్టాల కమ్మలు పాత జోకు ఆరు మాసాలు, నగదు రూపాయలు 50000/- పైన తెలిపిన వస్తువులు మొత్తం ఖాళీ బూడిద అయినవి వీటితోపాటు వేడికి బీరువా లో గల చీరలు చిన్నపిల్లలు బట్టలు కూడా కాలినవి కావున నేను పేదవాడిని మాది ఒడ్డెర కులము రెక్కాడితే కానీ డొక్క నిండని బతుకులు మావి కావున నాయందు దయ ఉంచి పైన తెలిపిన ప్రకారం నాకు నష్టపరిహారం చెల్లించగలరని ప్రభుత్వాన్ని కోరనైనది. ఈ ఘటన స్థలానికి తక్షణమే స్పందించి గ్రామ సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, మూడో వార్డు మెంబర్ పిప్పరీ లింబాద్రి, అదేవిధంగా పాలకవర్గ సభ్యులు, తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఎల్లారెడ్డిలో పోలీసు కొవ్వొత్తుల ర్యాలీ

ఎల్లారెడ్డి, అక్టోబర్-31 (ప్రజా జ్యోతి) పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి ఎల్లారెడ్డి పోలీసులు ఎల్లారెడ్డి పట్టణంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నుండి గాంధీ చౌక్ వరకు ఈ ర్యాలీ కొనసాగింది. విధి నిర్వహణలో దేశం కోసం, ప్రజల రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఈ ర్యాలీని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి, ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కోటగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవ సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు.

కోటగిరి ,అక్టోబర్ 31, ప్రజా జ్యోతి.కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని యావత్తు భారతదేశ వ్యాప్తంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకుంటారనీ దేశానికి ఆయన చేసిన సేవలు మరవలేవని మహాత్మా గాంధీతో కలిసి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని అదేవిధంగా 1918 లో ఖేడా సత్యాగ్రహంలో మరియు 1928 లో బార్డోలి సత్యాగ్రహం లో రైతుల పక్షాన ఆంగ్లేయులతో పోరాటం చేయడం జరిగింది.అదే తరుణంలో ఆయనకు 'సర్దార్' అనే బిరుదు కూడా వచ్చింది.1950 ఆగస్టు15 వ తేదీన మరణించడం జరిగింది.ఆయన జ్ఞాపకార్థం గుజరాత్ రాష్ట్రంలో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం స్టాట్యూ ఆఫ్ యూనిటీ ని నిర్మించడం జరిగిందని తెలిపినారు.అదే విధంగా ప్రతి ఒక్కరూ దేశ ఐక్యతను కాపాడుతూ మతసామరస్యాన్ని పెంపొందించే విధంగా సోదర భావంతో జీవిస్తూ దేశ అభివృద్ధికి తన వంతు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యావత్తు భారతదేశ ప్రజలందరూ ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరం ఉందని తెలుపుతూ అదేవిధంగా సర్దార్ కు భారత దేశ ఉక్కు మనిషి గా కూడా గౌరవంగా పిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31:బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదర్శ పాఠశాల జాక్ (జాయింట్ యాక్షన్ కమిటీ) రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. భోజన విరామ సమయంలో జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర శాఖ బాధ్యులు,ప్రిన్సిపల్ శ్రీనివాస్ ప్రసాద్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రసాద్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేసి 010 ద్వారా వేతనాలు చెల్లించాలని, టిజిటిలకు నోషనల్ బెనిఫిట్స్ ఇవ్వాలని, ప్రమోషన్ కల్పించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గణేష్, సుకుమార్, విజయలక్ష్మి, శ్రావణి,శ్రీకాంత్,శ్రీనివాస్ రాజ్,దత్తు,రేష్మ,రవి, గణేష్,లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో ఏఐటియుసి జెండా ఆవిష్కరణ.

కోటగిరి, అక్టోబర్ 31, ప్రజా జ్యోతి. కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ 107వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ శనివారం నిర్వహించిన కార్యక్రమంలో జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి దుబాస్.రాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అంబాటి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఏర్పడ్డ ఏఐటియుసి ఆనాడు దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని కావాలని మరియు కార్మిక చట్టాల కోసం పోరాడి బ్రిటిష్ కాలంలోనే కార్మిక హక్కులు సాధించడం జరిగిందని దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాగించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీజీ రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల గొంతు కోస్తున్నారని ఇప్పటికైనా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి నల్ల. గంగాధర్, సిపిఐ పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్, నాయకులు బర్ల. సునీల్ కుమార్, మేస్త్రి యూనియన్ నాయకులు నీలి శంకర్, దుధ్య నాయక్, సోమ వీరేశం, శివరాజ్, పోశెట్టి,సాయిలు, రాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు

సిరికొండ రైతు వేదికలో ఆరుతడి పంటలు చిరుధాన్యాల సాగుపై శిక్షణ కార్యక్రమం

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండలం సిరికొండ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ సౌజన్యంతో రైతులకి ఆర్ పి ల్ ఆధారిత శిక్షణ లో నూనె గింజల సాగుని ప్రోత్సహించడం మరియి తక్కువ నీటితో ఆరుతడి పంటలు, చిరుధాన్యల సాగుని విస్తరించడం పైన రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు నిజామాబాద్ రూరల్ శ్రీ అంజి ప్రసాద్ ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాల తగ్గిపోయే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు దూరంగా ఉండాలని, జొన్న, పప్పుధాన్యాలు, నూనెగింజల వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు సంప్రదాయ పద్ధతిలో పంటలు సాగు చేయకుండా, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు సాగుచేయాలి.ఎరువుల వాడకం తగ్గించాలి. ఉద్యానవన అధికారి రోహిత్ ఆయిల్‌పామ్ సాగు ప్రాముఖ్యతను, ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు మరియు ప్రోత్సాహకాలను వివరించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చిరుధాన్యాల సాగు ప్రాముఖ్యతను కూడా రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి టీ నర్సయ్య,ఆత్మ డైరెక్టర్ దేఘం లక్ష్మీ, గోగు సురేష్, ఏఈఓ లు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

బాల్కొండ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 31: బాల్కొండ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో శనివారం బాల్కొండ పట్టణ కాంగ్రెస్ శాఖ ఆధ్వర్యంలో భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె ప్రధానిగా చేసిన పథకాలు సేవల గుర్తు చేసుకొని కొనియాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాల్కొండ పట్టణ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి సంజీవ్ గౌడ్, మండల కార్యదర్శిలు పుప్పల విద్యాసాగర్, పుల్లాయి నవీన్ కుమార్, మండల కార్యదర్శులు దోన్పాల్ సాయన్న,మార పురుషోత్తం,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసరి వివేక్ ఆనంద్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు మేక సతీష్, కాంగ్రెస్ నాయకులు మెట్టు అశోక్,నానం నరేష్, గ్రామస్తులు మల్కన్న, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆదర్శ రైతుని సన్మానించిన బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్

బాల్కొండ, (ప్రజా జ్యోతి) అక్టోబర్ 31: బాల్కొండ మండల కేంద్రంలోని శ్రీరాంపూర్ గ్రామంలో పల్లెనిద్ర పోలీసు పల్లెనిద్రలో భాగంగా మా గ్రామంలో బాల్కొండ ఎస్సై యాసిర్ అరాఫత్ మరియు వాళ్ళ సిబ్బందితో కలిసి రాత్రి బస చేసి ఉదయం వాడవాడల తిరిగి మా విలేజ్ కి సంబంధించిన సమస్యలను తెలుసుకుని వాటికి పరిష్కరించ ప్రయత్నం చేస్తామని చెప్పినారు.అలాగే గ్రామంలో భద్రత కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరడమైనది. అందులో భాగంగా మేము గ్రామస్తులం అందరం కలిసి 25 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని మా గ్రామ భద్రత కోసం మేము హామీ ఇవ్వడం జరిగినది.

జోనల్ స్థాయి కోకో పోటీలకు ఎంపికైన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

సిరికొండ, ప్రజా జ్యోతి సిరికొండ మండల కేంద్రంలోని పి యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒజూనియర్ కళాశాలలో నిర్వహించిన జోనల్ స్థాయి కోకో క్రీడా పోటీలను పాఠశాల ప్రిన్సిపాల్ గద్దం రాజేష్ రెడ్డి గారు ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గద్దం రాజేష్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరచాలని, క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసానికి, క్రమశిక్షణకు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, జట్టుగా పనిచేసే నైపుణ్యం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ జోనల్ స్థాయి క్రీడా పోటీలను అండర్–14 బాలురు,బాలికలు మరియు అండర్–17 బాలురు, బాలికల విభాగాల్లో నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో పీ యం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఒ కళాశాల సిరికొండకు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు గర్వకారణమని ప్రిన్సిపాల్ హర్షం వ్యక్తం చేశారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థుల వివరాలు:
అండర్–14 బాలురు: జి. కేదార్‌నాథ్, వై. హర్ష వర్ధన్
అండర్–14 బాలికలు:డి. చిన్నారి, బి. సాత్విక
అండర్–17 బాలురు: యం. రిషి
అండర్–17 బాలికలు: పి. శ్రీనిత

ఎంపికైన విద్యార్థులు 09-11-2026 న నిజామాబాద్‌లోని జిల్లా స్థాయి క్రీడా మైదానంలో జరిగే పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ గద్దం రాజేష్ రెడ్డి గారు,పీడీ నక్క కిషన్ తెలిపారు. జిల్లా స్థాయి పోటీల్లో కూడా విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను

ప్రిన్సిపాల్ గద్దం రాజేష్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

11వ డివిజన్ లో కబ్జాలే కబ్జాలు

అటవీ భూములను వదలని కబ్జాదారులు
ఖాళీ స్థలం కనిపిస్తే చాలు పాగా వేస్తున్నారు
బై నంబర్లతో వర్డ్ బ్లాక్ రిజిస్ట్రేషన్లతో అమాయకులకు టోపి
కబ్జాల వెనుక ఖద్దర్ లీడర్లు

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31(ప్రజాజ్యోతి) : నిజామాబాద్ నగరంలోని 11వ డివిజన్ లో కబ్జాల పరంపర కొనసాగుతుంది. ఇటీవల అటవీ శాఖ 11వ డివిజన్ లో రెండు కాంపార్ట్ మెంట్ లలో 8 ఎకరాల రిజర్వు ఫారెస్టు భూమిలో వెలిసిన ఆక్రమణలు తొలగించాలని 152 మందికి నోటీసులు జారీ చేసిన విషయం తెల్సిందే. అందులో 142 మంది వరకు తమకు పట్టాలు ఉన్నాయని అటవీ శాఖకు జాబితా అందజేశారు. అయితే సంబంధిత పట్టాలు రెవెన్యూ శాఖ జారీ చేసినవి ఉండగా అవన్నీ బోగస్ పట్టాలతో పాటు రెవెన్యూ శాఖ కేటాయించిన భూములకు సంబంధించినవని సంబంధిత పట్టాలకు, అటవీ భూమికి సంబంధం లేదని ఫారెస్టు అధికారులు తేల్చేశారు. కానీ 11వ డివిజన్ లో కేవలం అటవీ భూములే కాకుండా ప్రభుత్వం పేదలకు కేటాయించిన భూములను కూడా చెరబడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను చూపుతూ ఎడాపెడా కబ్జాలు చేస్తున్నారు. దొడ్డకొమురయ్య కాలనీ మొదలుకుని అసద్ బాబానగర్, బాబాన్ సాహెబ్ పహాడ్, స్లాటర్ హౌజ్ వద్ద ఉన్న భూములకు రక్షణ లేకుండా పోయింది. యజమాని ఒకరు . . . కబ్జాదారులు మరొకరు అన్న చందంగా భూములను చెరబడుతున్నారు. అక్కడ ప్రభుత్వం కేటాయించిన పట్టాభూములను ఇతరులు కొనుగోలు చేయవద్దన్న నిబంధనలను తుంగలో తొక్కుతూ దానిపైనే వ్యాపారం చేస్తున్నారు. సర్కారు స్థలంలో రియల్ ఎస్టేట్ మాదిరిగా నిత్యం కబ్జాలు, అమ్మకాలు అనేవి రోజువారి తంతుగా మారాయి. కొందరు ఇళ్ళలోనే ప్రభుత్వం కేటాయించిన పట్టాల పేరిట నకిలీవి ముద్రించి పేదలకు అమ్మేస్తున్నారు. రెవెన్యూ అధికారుల సంతకాలను ఫోర్జరీ చేస్తూ 2012లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో రద్దు చేసిన 1500 పట్టాల నంబర్లతోనే ప్లాట్లను విక్రయిస్తుండడం గమనార్హం. ఎవరైనా సంబంధిత పట్టాదారులు స్థానికంగా లేకపోతే తెల్లారేసరికే కబ్జా చేసేస్తున్నారు. రెవెన్యూ అధికారులు అటువైపు రారనే ధీమాతో బోగస్ పట్టాలతో భూములను కబ్జా చేసి అమాయకులకు అమ్మేస్తున్నారు.

సాధారణంగా ఉన్న భూముల ధరలను మించి గజానికి 3 వేల నుంచి 5 వేల వరకు ధర నిర్ణయించి అమ్మేస్తున్నారు. బల్దియా అధికారులు ఇచ్చిన ఇంటి నంబర్లు, విద్యుత్ శాఖ ఇచ్చే మీటర్ నంబర్ల ఆధారంగా వర్డ్ బ్లాక్ రిజిస్ట్రేషన్ చేసి విక్రయిస్తున్నారు. చాలామట్టుకు స్టాంప్ పేపర్లపైనే లావాదేవీలు చేస్తూ అమాయకులపై కుచ్చుటోపి పెడుతున్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ తరపున వకాల్త పుచ్చుకున్న లీడర్లు ప్లాట్ల దందా చేస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో క్రైం కేసుల కంటే కబ్జా కేసుల పంచాయితీలే ఎక్కువగా నమోదవుతున్నాయని రికార్డులు చెబుతున్నాయి. నిత్యం ఒక చోట భూముల కబ్జాలు, గొడవలు తాలుకు అనేవి రోజువారి తంతుగా మారింది. నగరంలోని పశువధ శాల వద్ద ఉన్న పట్టా భూమి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది. ఒకప్పుడు బ్రహ్మణకుంట సమీపంలో ఉన్న పట్టాభూమి ఇప్పుడు వివాదాల కేంద్ర బిందువుగా మారింది. ప్రధానంగా స్లాటర్ హౌజ్ మీదుగా రోడ్డు ఉందని కబ్జాకు యత్నించడంతో విషయం వెలుగు చూసింది. మున్సిపల్ అధికారులు పశువద శాల నుంచి రోడ్డు వెళ్లేందుకు వీలు లేకుండా అడ్డంగా రోడ్డును తవ్వేయించారు. అయితే ఈ విషయంలో కొందరిపై కేసులు కూడా నమోదయ్యాయి. కోట్ల రూపాయల విలువైన భూమి ఒకప్పుడు బ్రహ్మణకుంట చెరువు ప్రక్కన ఉన్న బండ్లబాట దారి ఉండగా చెరువు కింద భూములన్నీ రియల్ ఎస్టేట్ లో అమ్మేయడంతో దానికి రోడ్డు లేక పశువధ శాల నుంచి రోడ్డును వేయాలని ప్రయత్నించడం వివాదానికి తెర తీసింది. నగరంలోని 11వ డివిజన్ లో జరుగుతున్న భూ పంచాయితీ వ్యవహారం నగరంలో చర్చనీయాంశంగా మారింది. ఎక్కడ మారుమూల ప్రాంతంలో ఉన్న డివిజన్ లో జరుగుతున్న భూముల కబ్జాలు, వివాదాల విషయాలు, సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. గ్రూపులు గ్రూపులుగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం, మీరు కబ్జాదారులనీ కొందరు కాదు పట్టాదారులమనీ మరికొందరు కామెంట్లు చేసుకోవడం పరిపాటిగా మారింది. సోషల్ మీడియాలో వస్తున్న పోస్టులో ఏవి వాస్తవాలో ఏవి నకిలీవో తెలియక సామాన్యులు నష్టపోతున్నారు.

జాతీయ ఐక్యతకు కృషి చేసిన మహానుభావులు వల్లభ్ భాయ్ పటేల్

నివాళులర్పించిన ఎమ్మెల్యే ధన్ పాల్...

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : జాతీయ ఐక్యత కోసం కృషి చేసిన మహానుభావులు ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం నగరంలోని వర్ని చౌరస్తాలో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 562 సంస్థాలను విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమగ్రత ఐక్యతకోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తి దాయకమన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గుజరాత్ లో ప్రపంచంలోనే ఎత్తైన " స్టాచ్యూ ఆఫ్ యూనిటీ " పటేల్ విగ్రహాన్ని నిర్మించి ఘనమైన నివాళి అందించారన్నారు. అలాగే నిజాం నిరంకుశ పాలనకు ముగింపు పలికి హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడానికి పటేల్ కీలక నిర్ణయాలు తీసుకున్నారన్నారు. ప్రధానంగా 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం హైదరాబాద్ సంస్థానంలో ఆపరేషన్ పోలో ప్రారంభించి, సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు కల్పే అర్చనా చిరంజీవి, జగదీష్ కులకర్ణి, మల్కాయి మహేందర్, మఠం పవన్, న్యాలం సునీత రాజు తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండలో పోలీస్ అమరవీరుల వారోత్సవాలు

కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన పోలీసు సిబ్బంది

బాల్కొండ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 31: బాల్కొండ మండల కేంద్రంలోని పోలీస్ వారోత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బంది బాల్కొండలోని హై స్కూల్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా దగ్గరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమరులైన పోలీసులని వీరులను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ రూరల్ సిఐ జాన్ రెడ్డి, బాల్కొండ ఎస్సై యాసిర్ అర్పత్, బాల్కొండ మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్, బాల్కొండ ఉపసర్పంచ్ గాండ్ల రాజేందర్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు చాకులింగం మరియు చౌటి కిషన్, విద్యార్థులు, ఏ ఎస్ ఐ లు, కానిస్టేబుళు ,,హోంగార్డులు, గ్రామ ప్రజలు, పోలీస్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎస్ఐ కె. వినయ్ కుమార్

నందిపేట్ ప్రజా జ్యోతి : ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, నందిపేట్‌లో ఎన్ఎస్ఎస్ (NSS) ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీ కె. వినయ్ కుమార్, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. వినయ్ కుమార్ మాట్లాడుతూ.. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ, జీవితంలో మంచి లక్ష్యాలను నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులతో నషా ముక్త్ వికసిత్ భారత్ ప్రతిజ్ఞ చేయించారు. మత్తు పదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "మత్తు వద్దు.. జీవితమే ముద్దు", "మత్తు పదార్థాలను నివారిద్దాం" అంటూ నినాదాలు చేశారు. అలాగే కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉపన్యాసం, పోస్టర్ మేకింగ్, స్లోగన్, వ్యాసరచన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్. రాజ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మణ్ శాస్త్రి, హెచ్ఓడీలు కిషోర్, లావణ్య, దామోదర్, రాథోడ్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్న రిసోనేన్స్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : అనుమతు లేకుండా రిసోనేన్స్ జూనియర్ కళాశాల పేరుతో ఆదివారం టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్న యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ స్టూడెంట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జ్వాల అన్నారు. శనివారం డిఐఈవో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జ్వాల మాట్లాడుతూ రిసోనెన్స్ కళాశాలకు ఎలాంటి అనుమతులు లేకుండానే 2027 –2028 సంవత్సరానికి గాను ఇప్పటినుంచే విద్యార్థులకు టాలెంట్ టెస్టుల పేరుతో నిర్వహణలు చేస్తూ మోసం చేస్తున్న మేనేజ్మెంట్ పై చర్యలు తీసుకోవాలి ఫిర్యాదు చేశారు. ఆదివారం రోజున ప్రభుత్వ ఆఫీసులు అధికారులకు సెలవు ఉంటుందని అదే రోజుని ఎంచుకొని వేరే పని రోజుల్లో టాలెంట్ టెస్ట్ పరీక్షను పెడితే విద్యాధికారులు అనుమతించరనే ఉద్దేశంతో 2027 - 2028 కళాశాల అడ్మిషన్స్ కోసమని ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు వారి డాటా సేకరించి వారికి ఫోన్లు చేస్తూ రేపు ఉదయం 10:00 నుంచి 12 గంటల వరకు టాలెంట్ టెస్టుల పేరుతో అన్ని సబ్జెక్టులకు సంబంధించినటువంటి ఒక పరీక్షను రిసోనెన్స్ యాజమాన్యం వారు నిర్వహించడం జరుగుతోందన్నారు. సుభాష్ నగర్ లోని ఒక ప్రైవేటు భవనంలో ఆ భవనానికి విద్యాధికారుల నుంచి విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అలాంటి భవనంలో ఈ పరీక్ష నిర్వహణ జరుగుతుందని దీని ద్వారా విద్యార్థులతో డైరెక్ట్ గా కాంటాక్ట్ అయి వారి డాటా అదేవిధంగా ఫీజు విషయం లో వసూలు చేసే చర్య దిశగా వీరు ముందడుగును వేస్తున్నారన్నారు. కానీ నిజామాబాద్ ఇంటర్మీడియట్ విద్యా అధికారికి రెండు రోజుల క్రిందట ఫిర్యాదు చేయగా ఈ సంస్థ గురించి విద్యాశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేవని తల్లిదండ్రులు విద్యార్థులు ఎవరు దాన్ని నమ్మి మోసపోవద్దని ఏకంగా డిఐఈవో పేపర్ ప్రకటనను కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయాని యాజమాన్యం వారు పరిగణలోకి తీసుకోకుండా టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్న కళాశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కంఠేశ్వర్ లో ఘనంగా కమల్ షా బియాబాని ఉర్సు ఉత్సవాలు

నిజామాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 31 (ప్రజాజ్యోతి) : నగరంలోని కంఠేశ్వర్ ప్రాంతంలో గల హజ్రత్ కమల్ షా బియాబాని (ఆర్ఏ)లో ఉర్సు ఉత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ సజ్జద్ నషీన్ ఇంటి నుంచి సందల్ చాదర్ తీసుకుని కంఠేశ్వర్ ప్రాంతంలో ఊరేగించారు. ఈ ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగుతాయన్నారు. ఈ ఊరేగింపులో దారి పొడవున భక్తులు దర్శించుకుని భక్తితో ప్రార్థనలలో మునిగిపోయారు. ఊరేగింపు తిరిగి రాత్రి దర్గాకు చేరుకుని సందల్ మాలి చేశారు. అనంతరం సమ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాకు చెందిన మహ్మద్ అబ్దుల్ ఖాదర్ వంశస్తుడు మహ్మద్ అబ్దుల్ అజిజ్ మాట్లాడుతూ ప్రతి యేటా ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం మహ్మద్ ఖాదర్ వంశస్తులు అందరూ కలిసి ఆల్ హజ్ మహ్మద్ అబ్దుల్ ఖాదర్ ను సజ్జద్ నషీద్ గా ప్రకటించారు. ఈ ఉత్సవాల్లో ఖాజామొయినుద్దీన్, జహీర్, హైమద్ ఆలీ, ఎం.ఏ.ఆఫీజ్, మోయిజ్, ఎం.ఏ.ఖదీర్, నసీయొద్దీన్, సమీర్ తదితరులున్నారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి

జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్

...జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ.

నారాయణపేట: సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ వినీత్ సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... భారతదేశ స్వాతంత్ర్యం అనంతరం దేశవ్యాప్తంగా విడివిడిగా ఉన్న సుమారు 560 సంస్థానాలను ఏకీకృతం చేసి, బలమైన ఐక్య భారతదేశ నిర్మాణానికి పునాది వేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి సేవలు, కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత కోసం ఆయన చూపిన చొరవ, దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 31వ తేదీన జాతీయ సమైక్యత దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు క్రమశిక్షణ, సత్ప్రవర్తన, నైతిక విలువలను అలవర్చుకుని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో మెలుగుతూ జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించుకోవాలని, దేశ సమగ్రతను కాపాడటంలో తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఎస్పీ కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు, సిబ్బంది జాతీయ సమైక్యత దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అంకితభావంతో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎం.డి. రియాజ్ ఉల్ హక్, ఆఅఖీః డీఎస్పీ ఎ. మహేష్, ఆర్ఎస్ఐలు శివశంకర్, శిరీష, శివయ్య, డీపీఓ సిబ్బంది, ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ పేరిట కాంగ్రెస్ రాజకీయ డ్రామాలు

ఎన్నికల సంఘం, ఎస్ఐఆర్‌పై కాంగ్రెస్ చేస్తుంది అనవసర రాద్ధాంతమే

కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ నవంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రను విజయవంతం చేయండి

బిజెపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి

కరీంనగర్ ఓటమి భయంతో అలమటిస్తున్న కాంగ్రెస్ పార్టీ, ఉనికిని చాటుకోవడానికే నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిరసన రాజకీయ డ్రామా మొదలుపెట్టిందని , రాజ్యాంగ పరిరక్షణ పేరిట , ఎన్నికల సంఘం , ఎస్ఐఆర్ పై కాంగ్రెస్ చేస్తున్నది అనవసర రాద్ధాంతమేనని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి ఘాటుగా విమర్శించారు. నంబర్ 5న కరీంనగర్లో తలపెట్టిన మహా పాదయాత్రకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని వివిధ మండలాల మహిళా మోర్చా అధ్యక్షులు, మహిళా ప్రజా ప్రతినిధులు , ముఖ్య నేతల తో సన్నాక సమావేశం కరీంనగర్ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు గుర్రాల నిర్మలరెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని అతిధి హోటల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ స్వతంత్ర రాజ్యాంగ సంస్థలైన కేంద్ర ఎన్నికల సంఘం పై బురదజల్లుతూ, రాజ్యాంగం ప్రమాదంలో ఉందనే నిరాధార ప్రచారంతో ప్రజలను మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ నాయకత్వం ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా నవంబర్ 1న ఢిల్లీలో రామ్ లీలా మైదానంలో తలపెట్టిన నిరసన కార్యక్రమం రాహుల్ గాంధీ బాధ్యతారాహిత్య వైఖరి, ఆయన రాజకీయ దురుద్దేశాన్ని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు "పోలీసులకు, లాఠీలకు భయపడకండి" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న రాహుల్ గాంధీ ప్రజలను, కార్యకర్తలను రెచ్చగొట్టడం ఉసికొల్పేలా మాట్లాడటమే కాంగ్రెస్ స్వార్థ రాజకీయాలకు నిదర్శనమన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మేయర్ కొలగని శ్రీనివాస్ , రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు, మాజీ జెడ్పీ చైర్మన్ కనుమల్ల విజయ లు మాట్లాడుతూప్రజాస్వామ్యబద్ధంగా పనిచేసే కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టను దిగజార్చేందుకు "ఓట్ల చోరీ", ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా రాజ్యాంగ వ్యవస్థల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న అపనమ్మకాన్ని మళ్లీ బయటపెట్టుకుందన్నారు. చట్టబద్ధమైన సవరణలకు, ఈవీఎం సంస్కరణలకు చట్టసభల్లో చర్చించాల్సిన విపక్షం, వీధుల్లో నిరసనలు చేస్తూ అశాంతిని సృష్టించడానికి ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. పండుగల సీజన్ కొనసాగుతున్న సమయంలో రామ్‌లీలా మైదానంలో 10 లక్షల మందితో భారీ ర్యాలీ నిర్వహించడం వల్ల పాత, కొత్త ఢిల్లీ వ్యాపారాలు దెబ్బతింటాయని, రద్దీతో కోట్లాది రూపాయల వ్యాపారం నిలిచిపోతుందని ఢిల్లీ వ్యాపార సంఘాలు సోనియా గాంధీకి లేఖ రాసినప్పటికీ కాంగ్రెస్ స్పందించకపోవడం దారుణమని, ప్రజల, వ్యాపారుల శ్రేయస్సు కంటే తమ రాజకీయ లబ్ధే ముఖ్యాంశమని కాంగ్రెస్ నిరూపించిందనే విషయం దీంతో స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

దేశంలో కాంగ్రెస్ పూర్తిగా ప్రజా విశ్వాసాన్ని కోల్పోయిందని, ఇటీవల పలు రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ కు చెంపపెట్టు లాంటి తీర్పు వచ్చిందన్నారు. అందుకే కాంగ్రెస్ రాజకీయ ఉనికి కోసం ప్రయత్నిస్తుందని , ఎన్నికల వ్యవస్థపై అపనమ్మకం కలిగించి ఓటమికి ముందస్తు సాకులు వెతుక్కునే ప్రయత్నం చేస్తుందని ఘాటుగా విమర్శించారు. ప్రధానంగా రాహుల్ గాంధీ ఒక "అరాచక శక్తిగా" మారి దేశ ప్రతిష్టను, రాజ్యాంగ సంస్థలను దెబ్బతీస్తున్నారని, ఎన్నికల్లో గెలవలేక ప్రజల్లో భయాందోళనలు సృష్టించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. ప్రజల సమస్యలపై కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కేంద్ర ఎన్నికల సంఘం , ఎస్ ఐ ఆర్ ల పై కాంగ్రెస్ వివాదాలను లేవనెత్తి నిరసనలు చేయడం ఆ పార్టీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం లాంటిదన్నారు. కాంగ్రెస్ చేపట్టిన "నవంబర్ 1 రామ్‌లీలా నిరసన" రాజ్యాంగ పరిరక్షణ కోసం కాదని, కాంగ్రెస్ రాజకీయ క్రీడలో భాగమని స్పష్టం చేశారు . దేశంలో కాంగ్రెస్ అవలంబిస్తున్న విధానాలను , అరాచక పద్ధతులను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి , ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 5న కరీంనగర్లో మహా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో ప్రజలు ,యువత , మహిళలు స్వచ్ఛందంగా భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళా కార్పొరేటర్లు, ,సర్పంచ్ లు వివిధ మండలాల మహిళా మోర్చా అద్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘన సన్మానం

ముఖ్య అతిథిగా హాజరై సత్కరించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

అధికారుల సేవలను కొనియాడిన సీపీ

కరీంనగర్ పోలీసు శాఖలో సుదీర్ఘకాలం పాటు అంకితభావం, నిబద్ధత మరియు క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి పదవీ విరమణ పొందిన అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాలుసాని అంజయ్య, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్ బట్టు శ్రీనివాస్ లను కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ముఖ్య అతిథిగా హాజరై, పదవీ విరమణ పొందిన అధికారులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... శాంతిభద్రతల పరిరక్షణలో మరియు ప్రజాసేవలో ఈ అధికారులు అందించిన విశేష సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ అంచలంచెలుగా ఎదుగుతూ, శాఖ ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు. వారి అంకితభావం తోటి సిబ్బందికి ఆదర్శనీయమని ప్రశంసించారు. 42 సంవత్సరాల సుదీర్ఘ సేవా ప్రస్థానాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం వీరి శేష జీవితం ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య సుఖసంతోషాలతో గడవాలని సీపీ ఆకాంక్షిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పదవీ విరమణ తర్వాత కూడా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్ ఎస్సై తిరుపతి, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్ కమిషనరేట్ కార్యాలయ సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు.

డీజీపీ కార్యాలయంలో ఘనంగా వల్లభభాయ్ పటేల్ జయంతి

హైదరాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని జాతీయ ఐక్యత దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) కార్యక్రమాన్ని శనివారం డీజీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐజీ (పిఎ ఎల్) గజరావు భూపాల్ పోలీసు అధికారులు, సిబ్బందితో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేయించారు. మల్టీ జోన్-ఎ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించి దేశ ఐక్యతకు బలమైన పునాది వేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ జాతీయ సమైక్యత, సమగ్రతను కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ (అడ్మిన్) అన్యోన్య, పలువురు పోలీసు అధికారులు, సీఏవోలు, ఏవోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పాలకొల్లు లో మంత్రి నిమ్మల పరిశీలన

పాలకొల్లు ఆర్నాబ్ తుఫాన్ నేపథ్యంలో పాలకొల్లులోని ఏఎంసి ఇండోర్, పూలపల్లి, అడవి పాలెం విద్యుత్ కేంద్రాలను మంత్రి నిమ్మల రామానాయుడు సందర్శించారు. ప్రస్తుత స్థితిలో నెలరోజులు పట్టే విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ పనులు వారం రోజుల్లోనే జరిగేలా వేగవంతంగా జరుగుతున్న పనులను స్వయంగా పరిశీలించారు. సీఎం చంద్రబాబు రి ఆదేశాలతో పెద్ద ఎత్తున మిషనరీతో పాటు, రాష్ట్రంలోని ఇతర జిల్లాలు, తెలంగాణ, ఒరిస్సా, ఝూర్ఖండ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి రాత్రింబవళ్లు నిరంతరంగా శ్రమిస్తున్న విద్యుత్ సిబ్బంది తో మమేకమయ్యారు. వారిని అభినందించడం మరియు విద్యుత్ పునరుద్ధరణ పూర్తయ్యే వరకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని, కూటమి నాయకులు గ్రామాలలో అన్ని విధాలుగా సహకరించాలని కోరారు.

రాప్తాడు ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత

అమరావతి : రాప్తాడు ఘటనపై హోంమంత్రి అనిత స్పందించారు. పదో తరగతి విద్యార్థినిపై దాడి ఘటన అత్యంత దురదృష్టకరమని అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటాం. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీకి తగిన సూచనలు ఇచ్చామని అన్నారు. ఈ ఘటనలో నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారుర.

తెగిపడిన విద్యుత్ తీగలు.. రెండు ఎద్దుల మృతి

ఎద్దుల బండిపై వెళ్తుండగా ప్రమాదం.. తండ్రీకొడుకులకు తప్పిన ప్రాణాపాయం

వ్యవసాయానికి ఆధారమైన మూగజీవాలను కోల్పోయిన రైతు కుటుంబం

విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు.. బాధితులకు పరిహారం అందించాలని విజ్ఞప్తి

రాజవొమ్మంగి : రాజవొమ్మంగిలో తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి రెండు ఎద్దులు మృతి చెందాయి. మరిచెట్ల దేవుడు కుమారుడు మరిచెట్ల శ్రీను, ఆయన కుమారుడు వెంకట మురళి కలిసి ఎద్దుల బండిపై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మార్గమధ్యంలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో రెండు ఎద్దులు అక్కడికక్కడే మృతి చెందాయి. బండిపై ఉన్న తండ్రీకొడుకులు ప్రాణాలతో బయటపడ్డారు. వ్యవసాయ పనులకు ఆధారమైన రెండు ఎద్దులు కళ్లముందే మృతి చెందడంతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు ప్రజలు, పశువులు సంచరించే మార్గంలో విద్యుత్ తీగలు తెగిపడి ఉండటం విద్యుత్ శాఖ పర్యవేక్షణపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ ప్రమాదంలో రెండు మూగజీవాలు ప్రాణాలు కోల్పోగా, తండ్రీకొడుకులకు ప్రాణాపాయం తప్పింది.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి

వ్యవసాయ పనులకు ఉపయోగపడే రెండు ఎద్దులు ఒకేసారి మృతి చెందడం బాధిత కుటుంబానికి ఆర్థికంగా నష్టం కలిగించింది. మృతి చెందిన ఎద్దుల విలువను పశు సంవర్ధక శాఖ అధికారులతో అంచనా వేయించి, నిబంధనల ప్రకారం పరిహారం అందించాలని బాధితులు కోరుతున్నారు. ప్రమాదానికి కారణాలను గుర్తించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు

రాప్తాడు ఘటన.. హెచ్ ఎం, టీచర్ సస్పెండ్

అనంతపురం రాప్తాడు జడ్పీ హైస్కూల్లో విద్యార్థినులపై దాడి సంచలనంగా మారింది. ఈ ఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు రావడంతో హెచ్‌ఎం, ఓ టీచర్ను సస్పెండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పరామర్శించారు. నిందితుడిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. భద్రతా లోపాలపై నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

నల్గొండ క్రాస్ రోడ్డులో సోహైల్ హోటల్ సీజ్

హైదరాబాద్ హైదరాబాద్‌లోని నల్గొండ క్రాస్ రోడ్డులో ఉన్న సోహైల్ హోటల్‌పై ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈరోజు సాయంత్రం 4 గంటల నుంచి హోటల్‌లో తనిఖీలు నిర్వహించిన అధికారులు, ఆహార భద్రత ప్రమాణాల ఉల్లంఘనలు గుర్తించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో సోహైల్ హోటల్‌ను సీజ్ చేసిన ఫుడ్ సేఫ్టీ అధికారులు.. తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు నిర్వహించకూడదని హోటల్ యాజమాన్యానికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అధికారుల చర్యలతో ప్రస్తుతం హోటల్ మూతపడింది..

ప్రశాంతంగా ఎన్నికల సామాగ్రి పంపిణీ

తనిఖీ చేసిన రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ మరియు తెనాలి మున్సిపాలిటీలలో నవంబరు 1వ తేదీన జరగనున్న పట్టణ స్థానిక ఎన్నికలకు సామాగ్రి పంపిణీ కార్యక్రమం శనివారం ప్రశాంతంగా సాగింది. గుంటూరులో ఆంధ్ర ముస్లిం కళాశాలలో, తెనాలిలో జె ఎం జె మహిళా కళాశాలలో పంపిణీ కార్యక్రమం జరిగింది. పోలింగ్ ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది సకాలంలో పంపిణీ కేంద్రానికి చేరుకొని తమ పోలింగ్ కేంద్రానికి సంబంధించిన సామాగ్రిని తీసుకోవడం జరిగింది. సామగ్రి పంపిణీ రూట్ల వారీగా ఏర్పాటు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ సిబ్బంది కూర్చోవడానికి వీలుగా ఏర్పాట్లను చేయడంతో సామాగ్రి తీసుకొని లెక్కలను సరి చూసుకోవడానికి సులభతరమైంది. సిబ్బందికి ఫలహారం, మధ్యాహ్న భోజన ఏర్పాట్లను చేశారు. రవాణా సౌకర్యాన్ని కల్పించారు. రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ నాయర్ తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా చివరి వరకు శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సి.యం.సాయికాంత్ వర్మ మీడియాతో మాట్లాడుతూ పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లుచేసామన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, పంపిణీ ప్రక్రియను సజావుగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గుంటూరు సిటీకి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని గుంటూరు నగరంలోని ఆంధ్రా ముస్లిం కాలేజీలో ఏర్పాటు చేసి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మధ్యాహ్నానికల్లా అన్ని బృందాలు రూట్లన్నీ పరిశీలించుకుని, సాయంత్రానికల్లా కేటాయించిన పోలింగ్ స్టేషన్లకు చేరుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. తెనాలి మున్సిపాలిటీలో అన్ని వార్డులు మరియు పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన రూట్ల వారీగా పంపిణీ జరుగుతుందన్నారు. గుంటూరు, తెనాలి ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేస్తూ, ప్రతి ఒక్కరూ ఆదివారం జరిగే పోలింగ్ లో తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు హక్కు ఉన్న తమ పోలింగ్ స్టేషన్లకు వచ్చి ప్రశాంతంగా, ఎటువంటి ప్రలోభాలకు లోనవ్వకుండా విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 596 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయగా, 4,514 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. తెనాలి మున్సిపాలిటీ పరిధిలో 185 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, 1,185 మంది సిబ్బందిని కేటాయించినట్లు పేర్కొన్నారు. రెండు ప్రాంతాల్లో కలిపి మొత్తం 781 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. గుంటూరులో 76 వార్డులు, తెనాలిలో 52 వార్డులు కలిపి మొత్తం 128 వార్డులు ఉండగా, తెనాలిలో ఒక వార్డు ఏకగ్రీవమైనందున మిగిలిన 127 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు.

'ఈ నగరానికి ఏమైంది' సీక్వెల్ ట్రైలర్ అప్‌డేట్.. వచ్చేస్తోన్న మ్యాడ్ గ్యాంగ్!

టాలీవుడ్ యువతను ఊపేసిన కల్ట్ హిట్ సినిమా ఈ నగరానికి ఏమైందికి సీక్వెల్‌గా వస్తున్న చిత్రం 'ఈఎన్ఈ రీపీట్' టాలెండ్ డైరెక్టర్ తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన ఈ చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా.. తాజాగా ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అప్‌డేట్‌ను ప్రకటించి సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చారు. ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్‌ను నవంబర్ 3వ తేదీ సాయంత్రం 5:00 గంటలకు విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. ఈ చిత్రంలో విశ్వక్ సేన్, అభినవ్ గోమటం, శ్రీకాంత్ మగంటి, వెంకటేష్ కాకుమాను తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సురేష్ ప్రొడక్షన్స్ పతాకంపై తెరకెక్కుతున్న ఈ సినిమాకు వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు. కాగా, ఈ పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్ సినిమా నవంబర్ 19, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ట్రైలర్‌తో సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తోంది.

మ్యూజిక్ డైరెక్టర్‌పై క్లారిటీ.. అనిరుధ్, జీవీ ప్రకాష్‌లకు నో ఛాన్స్, బాలయ్య సినిమా అప్‌డేట్ ఇదే!

నందమూరి నటసింహం బాలకృష్ణ, దర్శకుడు కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ చిత్రం చీదీఖ 112పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలయ్య మాస్ ఇమేజ్‌కు కొరటాల శివ మార్క్ కథనం తోడైతే థియేటర్లలో అభిమానులకు పండగే అన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో పూజా కార్యక్రమాలతో ఈ సినిమాను ఘనంగా ప్రారంభించారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. అయితే ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన సంగీత దర్శకుడి ఎంపికపై ఆసక్తికర చర్చ నడుస్తోంది. చీదీఖ 112కు సంగీతం అందించబోయే దర్శకుడు ఎవరనే విషయంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తొలుత తమిళ స్టార్ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఈ ప్రాజెక్ట్‌కు పనిచేయబోతున్నారని ప్రచారం జరిగింది. అయితే ఆయన వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఆ తర్వాత అనిరుధ్ స్థానంలో మరో ప్రముఖ సంగీత దర్శకుడు జీవీ ప్రకాష్ కుమార్‌ను తీసుకున్నారంటూ వార్తలు వచ్చాయి. దీంతో బాలయ్య సినిమాకు జీవీ ప్రకాష్ సంగీతం అందించబోతున్నారని అభిమానులు భావించారు. ఈ వార్తలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కావడంతో మ్యూజిక్ డైరెక్టర్ ఎంపికపై ఆసక్తి మరింత పెరిగింది. సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న వరుస ప్రచారాలకు చిత్ర బృందం తాజాగా స్పందించింది. అనిరుధ్ రవిచందర్, జీవీ ప్రకాష్ కుమార్‌లలో ఎవరినీ ఇప్పటివరకు అధికారికంగా ఖరారు చేయలేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం పలువురు సంగీత దర్శకులతో చర్చలు జరుగుతున్నప్పటికీ తుది నిర్ణయం తీసుకోలేదని

పా. రంజిత్ 'వేట్టువం' రిలీజ్ డేట్ ఫిక్స్.. సంక్రాంతి 2027 బరిలో భారీ యాక్షన్ ఎపిక్!

సరికొత్త కథాంశాలతో సినిమాలను తెరకెక్కిస్తూ టాలీవుడ్, కోలీవుడ్‌లలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ ప్రాజెక్ట్ 'వేట్టువం' విడుదలకు సంబంధించిన అఫిషియల్ అనౌన్స్‌మెంట్ వచ్చేసింది. ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు మేకర్స్ ముహూర్తం ఫిక్స్ చేశారు. ప్రతిష్టాత్మకమైన సంక్రాంతి 2027 కానుకగా వచ్చే ఏడాది జనవరిలో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించారు. ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్ అండ్ టీజర్ ఇప్పటికే సోషల్ మీడియాలో భారీ హైప్‌ను క్రియేట్ చేశాయి. ఇది ఒక ఇంటెన్స్ పోస్ట్-అపోకలిప్టిక్ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కుతోంది. హాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ 'మ్యాడ్ మాక్స్: ఫ్యూరీ రోడ్' తరహా వైబ్స్ మరియు ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతున్నట్లు మేకర్స్ తెలిపారు. భూమి విధ్వంసం, కార్పొరేట్ సిండికేట్లు మరియు ప్రాచీన సంస్కృతికి మధ్య జరిగే పోరాట నేపథ్యంలో ఈ కథ సాగనుంది. ఈ చిత్రంలో టాలెంటెడ్ హీరో ఆర్య హీరోగా నటిస్తుండగా, శోభిత ధూళిపాళ వి.ఆర్. దినేష్ రవి కీలక పాత్రలు పోషిస్తున్నారు. వీరితో పాటు కలైయరసన్, గురు సోమసుందరం, జాన్ విజయ్, షాబీర్ తదితరులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. నీలం ప్రొడక్షన్స్ మరియు లెర్న్ అండ్ టీచ్ ప్రొడక్షన్ సంస్థలు సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యూజిక్ అందిస్తున్నారు.

రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ప్రారంభోత్సవానికి వేళాయె.. ఆసక్తికర పోస్ట్ పెట్టిన దర్శకుడి భార్య!

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్, క్రియేటివ్ డైరెక్టర్ సుకుమార్ కలయికలో తెరకెక్కనున్న భారీ చిత్రం కోసం మెగా అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'రంగస్థలం' వంటి సంచలన విజయం తర్వాత ఈ ఇద్దరూ మరోసారి కలిసి పనిచేస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయం బయటకు వచ్చింది. రేపు ఈ చిత్రం ఘనంగా ప్రారంభం కానుండగా, అంతకంటే ముందే సుకుమార్ భార్య తబితా సుకుమార్ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్ అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచింది. తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో తబితా సుకుమార్ ఈ సినిమా గురించి భావోద్వేగపూరితంగా స్పందించారు. సుకుమార్ భార్యగా ఈ ప్రాజెక్ట్ తనకు ఎంతో గర్వంగా, ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ సినిమా రచన కోసం సుకుమార్ ఎంత కష్టపడ్డారో, ఎన్ని గంటలు శ్రమించారో తనకు తెలుసని తెలిపారు. ఆయన పెట్టిన కష్టం, అభిరుచి, అంకితభావం ఇప్పుడు తెరపైకి రాబోతుండటం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోందని ఆమె వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ కోసం సుకుమార్ ఎంతో సమయం కేటాయించి కథపై పనిచేశారని తబితా తన పోస్ట్‌లో వివరించారు. ఆయన రచనలో చూపించిన శ్రమ, పట్టుదల తనకు తెలుసని చెబుతూ.. ఆ కష్టం ఒక రూపం దాల్చడం చూడటం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అంతేకాదు, ఎంతో అభిమానాన్ని సంపాదించుకున్న రామ్ చరణ్ -- సుకుమార్ కలయిక రెండోసారి ప్రేక్షకుల ముందుకు వస్తుండటంతో అంచనాలు మరింత పెరిగాయని తెలిపారు. తబితా పెట్టిన ఈ పోస్ట్ మెగా అభిమానులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా సుకుమార్ కథ కోసం ఇంతగా కష్టపడ్డారనే విషయం అభిమానుల్లో సినిమాపై ఆసక్తిని మరింత పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ గురించి రకరకాల వార్తలు ప్రచారంలో ఉండగా, తాజాగా దర్శకుడి భార్య చేసిన వ్యాఖ్యలు కొత్త ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. ఈ సినిమా ప్రారంభోత్సవం రేపు ఘనంగా జరగనుంది. ఈ వేడుకతో ప్రాజెక్ట్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా సినిమా ఏ తరహా కథతో తెరకెక్కనుంది? ఇందులో రామ్ చరణ్ పాత్ర ఎలా ఉండబోతోంది? అనే ప్రశ్నలకు కొంత స్పష్టత రావచ్చని అభిమానులు ఆశిస్తున్నారు. 'రంగస్థలం'లో రామ్ చరణ్‌ను పూర్తిగా భిన్నమైన పాత్రలో చూపించి సుకుమార్ ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ జతకట్టడంతో ఈసారి ఎలాంటి కథను ఎంచుకున్నారనే ఆసక్తి నెలకొంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు రేపటి వేడుకలో వెల్లడయ్యే అవకాశముంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967